VISALAANDHRA Phone 5301 ఉదయం ★ ★ Regd No. H 201

విశాలాంధ్ర

702853

సంపుటి 18. సంచిక 200 | విజయవాడ 19—10—1968 శనివారం | 6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దిన పత్రిక 12 పేజీలు: ఆదివారం సంచిక 16 పేజీలు

	అంతర్జాలం		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44-00	—	రు. 58-00
6 నెలలకు	రు. 22-00	—	రు. 29-00
3 నెలలకు	రు. 11-25	—	రు. 14-50
1 నెలకు	రు. 3-75	—	రు. 5-00

తిరువనంతపురం హెడ్ పోస్టాఫీసులో తిరిగి పని బంద్

తిరువనంతపురం. అక్టోబరు 18

ఇద్దరు పోస్టు ఆఫీసులను తిరిగి సస్పెండ్ చేసినందుకు నిరసనగా తిరువనంతపురం హెడ్ పోస్టాఫీసులో 200 మంది ఉద్యోగులు నేడు తిరిగి పని నిరాకరణ సమ్మె ప్రారంభించారు. మంత్రి నిర్ణయానికి ముందే ఉద్యోగులపై కన్నేసి తీర్చుకోవటానికి ఉన్నతాధికారులు యత్నిస్తున్నారని యూనియన్ ప్రతినిధి విమర్శించారు.

ప్రధాని గృహముందు పెద్దయెత్తున ప్రజా ప్రదర్శన

ఉద్యోగులపై సాగిస్తున్న పగసాధింపుచర్యలకు, నిర్బంధకాండకు నిరసన

బ్యానర్లు ధరించి, నినాదాలతో వేలసంఖ్యలో ఉద్యోగుల, సోవర కార్మికుల మహాయాత్ర

న్యూఢిల్లీ, అక్టోబర్ 18

ప్రభుత్వ పగ సాధింపు నిర్బంధ విధానాన్ని ఖండిస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నివాస గృహం ముందు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు కార్మికులు నిన్న బ్రహ్మాండమైన ప్రజా ప్రదర్శన జరిపారు.

పనిగంటల అనంతరం ఉద్యోగులు తమ కార్యాలయాల నుండి వేల సంఖ్యలో సఫర్‌జంగ్ రోడ్డుమీద వున్న ప్రధాని ఇంటికి ఈ మహాయాత్ర సాగించారు.

ఈ పూరేగింపు టోర్నమెంట్ లాన్స్‌నుండి జయఘోషలేర్పరిచింది. ప్రదర్శకులు బ్యానర్లుధరించి ప్రసంగించటంతో ప్రభుత్వ దగాకోరు విధానాన్ని ఖండిస్తూ ముందుకుసాగింది.

రాయబార వర్గ ప్రతినిధులు ప్రధాన మంత్రిని కలుసుకునేందుకు వెళ్ళిన తమవారి ప్రదర్శకులు "ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి" "పై. బి. బోనస్ నశించాలి" అని నినాదాలు చేశారు.

ప్రదర్శకులను ఉద్దేశించి పార్లమెంటు సభ్యులు యం. ఎస్. సౌంధి, రామ్ భాగ్రి, కన్వర్‌లాల్‌గుప్తా, ఎ. పి. భట్టీ ఇతర ఫెడరేషన్ యూనియన్ నాయకులు ప్రసంగించారు.

కృష్ణా పుష్కరాలు

అధికార్ల కాకులలెక్కలు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, అక్టోబరు 18

3 స్నానాల మట్టాలలోనూ స్నానం చేస్తున్న యాత్రికుల సంఖ్యను గురించి అధికారులు అందజేస్తున్న సమాచారంపై విజయవాడ ప్రజలు సంధ్రమాశ్చర్యాలను వెలిబుచ్చుతున్నారు.

నిన్న 15 లక్షల మంది స్నానాలు చేశారని అధికారుల అంచనా. తెలవారుజామునుండి ఉదయం 10 గంటలవరకు యాత్రికులు స్నానాలు చేస్తుంటారు. అంటే గంటకు దాదాపు 2 లక్షల మందికి పైగా స్నానాలు చస్తేనేగాని అధికారుల అంచనాకు సరిపోదు. అంటే ప్రతినిముషానికి 3,360 మంది స్నానాలు చేయవలసి ఉంది. స్నానాల మట్టాలను పరిశీలిస్తే ప్రతి నిముషానికి అన్ని వేలమంది ప్రజలు స్నానాలు చేయడం అసాధ్యం. అక్కడ ఉన్న స్థలంకూడా సరిపోదు.

దాదాపు ప్రతిరోజూ కూడ అధికారుల అంచనాలు ఎక్కువగానే ఉంటున్నాయని ప్రజలు అంటున్నారు. దానికి కారణాలు కూడా ఉన్నాయి.

నిన్న నిజంగా 15 లక్షల మంది ప్రజలు స్నానాలు చేసివుంటే, విజయవాడలో ప్రజా వీక్షణలో ఒక్కరు గూడ మిగిలిపోకుండా స్నానం చేసివుంటే, మిగతా 12 లక్షల మంది యాత్రికులే లేకుండా వుండాలి. 12 లక్షల మంది యాత్రికులు విజయవాడకు రావడమంటే ఎలేరి క్షేత్రానికి ఇసుకవేస్తే రాలని పరిస్థితి ఏర్పడుతుందనటంలో అతిశయోక్తి ఉందనడం కాదనేవీరు? అంతవరకైతే లేదు. హోటళ్ళు, సినిమా హాళ్ళు, తదితర వ్యాపార స్థానాలలో క్రితం రోజులకన్నా రద్దీ పెరిగినమాట వాస్తవమేగాని, 12 లక్షలమంది యాత్రికులు వస్తవుండేటంత ఎత్తుమాత్రంలేదు. నిన్న దాదాపు 6 లక్షలమంది యాత్రికులుస్నానాలు చేసి ఉంటారని అనధికారుల అంచనా.

క్రితం రోజులలో వాహనం చప్పాళ్ళంతో పుష్కరాలరేవు నిండిలేదు. వేలసంఖ్యలో స్నానాలు చేస్తుండగా లక్షలసంఖ్యలో చేసినట్లు సమాచారం అధికారులు యిస్తున్నారు.

ఎందుకీ బోగస్ సమాచారం యిస్తున్నారు?

12 రోజులనుండి దాదాపు 60 లక్షల మంది యాత్రికులు వస్తారని అధికారులు అంచనావేసి డబ్బు మిస్సు చేస్తున్నారు. అందుకు తగిన ఏర్పాటుమాత్రం చేయలేదు.

యాత్రికులు తగ్గిన సమయంలో అధికారుల అంచనాలు తప్పి ఉన్నతాధికారుల నుండి తాంబూలాలు (రిమార్కులు) స్వీకరించవలసి వస్తుందేమోనని యాత్రికుల సంఖ్యను తమ చిత్తం వచ్చినట్లు పెంచి వర్తకులకు సమాచారాన్ని అందిస్తున్నారు.

ఈ రకమైన బోగస్ లెక్కలను ఇక

(మిగతా 2 వ పేజీలో

తాజావార్త

న్యూఢిల్లీ, అక్టోబరు 18

సెప్టెంబర్ 19 నమ్మెలో పాల్గొన్న 48 వేల మంది తాత్కాలిక ఉద్యోగులను తొలగిస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను ఉపసంహరించేందుకు, కేంద్ర మంత్రి వర్గం అంగీకరించినట్లు, యు. ఎన్. ఐ. విలేకరి తెలియజేస్తున్నారు.

డాంగే భూపేష్‌ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 18

భారత కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీయుతులు డాంగే భూపేష్ గుప్తాలు నేడు ఇక్కడ ప్రధాని శ్రీమతి గాంధిని కలుసుకుని కేంద్ర ఉద్యోగులపై ప్రభుత్వ పగ సాధింపు చర్యలను విలుపుచేసే విషయమై సత్వర నిర్ణయంగావించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

సుప్రీం సోవియట్ సమావేశం

జెక్, సోవియట్ ఒప్పందం ఆమోదానికై

మాస్కో, అక్టోబరు 17

జెకోస్లోవేకియా భూభాగంనుండి వార్సా దేశాల సేనల ఉపసంహరణ విషయమై సోవియట్-జెక్ లమధ్య నిన్న కుదిరిన ఒప్పందాన్ని ఆమోదించేందుకు ఈ మాసాంతంలోగా సుప్రీం సోవియట్ (రష్యన్ పార్లమెంటు) సమావేశం కానున్నదని భావింపబడుతున్నది.

జెకోస్లోవేకియా పార్టీ, ప్రభుత్వ నాయకుల సమక్షంలో సేనల ఉపసంహరణకు సంబంధించిన ఒప్పందంపై జెక్ ప్రధాని సెర్నిక్‌తో కలిసి సంతకం చేసిన తదుపరి సోవియట్ ప్రధాని కోసిగిన్ తిరిగి మాస్కో చేరారు. ఆయన ప్రాగ్‌లో ఒకరోజు గడిపారు.

పోలెండ్, బల్గేరియా, తూర్పు జర్మనీ, హంగరీ సేనలు, సోవియట్ సేనల్లో అధిక భాగం రానున్న మాసాంతానికల్లా ఉపసంహరించబడతాయని గతరాత్రి ఒప్పందంపై సంతకాల సందర్భంగా మాట్లాడుతూ కోసిగిన్ చెప్పారు.

హంగరీ ప్రధాని ప్రకటన

బుడాపెస్ట్ అక్టోబరు 17

జెకోస్లోవేకియా నుండి హంగరీ సేనల ఉపసంహరణను తన ప్రభుత్వం తక్షణ కర్తవ్యం తీసుకుంటుందని ప్రధాని జెనోషోక్ నేడు ఇక్కడ అసెంబ్లీలో చెప్పారు.

సేనల ఉపసంహరణ విషయమై ఇటీవల జెక్ - సోవియట్ యూనియన్ మధ్య కుదిరిన ఒప్పందంపట్ల ఆయన సంతృప్తి ప్రకటించారు.

జెకోస్లోవేకియాలో మామూలు పరిస్థితుల పునరుద్ధరణ విధానాన్ని ఈ ఒప్పందం త్వరితం చేస్తుందన్నారు.

కొందరిగిన ప్రశ్నలకు ఆయన జవాబిస్తూ ప్రజాతంత్రీకరణ విధానం, అధిక సంస్కరణల విధానం ఎటువంటి మార్పు పొందబోదన్నారు.

కేంద్ర మంత్రివర్గ మార్పులపై ఊహాగానాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 18

లాటిన్ అమెరికాదేశాల పర్యటనను ముగించుకొని భారత ప్రధాని తిరిగి రాగానే రాష్ట్రపతితో 20 నిముషాలపాటు చర్చలు జరిపిన దృష్ట్యా కేంద్రమంత్రి వర్గంలో మార్పులు, చేర్పులు జరుగబోతున్నాయన్న ఊహాగానాలు రాజధాని రాజకీయవర్గాల్లో ముమ్మరంగా చెలరేగాయి.

యువకులు ఎం. పి. దాన్గా, చెన్నారెడ్డి, అశోకమెహతాల నిష్క్రమణ తదుపరి చేర్పులు జరగక పోవటమే యీ ఊహాగానాలకు ఆస్కారం కల్పించింది.

నవంబరు 11 న ప్రారంభం కాబోయే పార్లమెంటు శీతాకాల సమావేశం ముందుగా మంత్రివర్గ విస్తరణ విషయమై ఏమి మాట్లాడబోతారో శ్రీమతి ఇందిరాగాంధి తరవ్యక్తంచేయలేదు.

ఒకవేళ మంత్రివర్గ విస్తరణ చెయ్యవలసి వచ్చినా పరిపాలనా సంస్కరణల నంతు నూతనంను ప్రధాని పాటిస్తారని తలపబడుతోంది.

తమిళనాడు మంత్రి శ్రీ కామరాజ్ లోక్ సభకు ఎన్నికైతే ఆయనకు కేంద్ర మంత్రి వర్గంలో స్థానం కల్పించ బడుతుందన్న ఊహాగానం బాగా ప్రచారంలోకి వచ్చింది.

గాంధీ శతజయంతి ఉత్సవాల ధోరణి



—By agreement with Sanker's Weekly

రాజధానిలో ఆర్‌టిసి కార్మిక సభ: డిమాండ్ల దినం సందర్భంగా

హైదరాబాదు, అక్టోబరు 18

డిమాండ్లదినం సందర్భంగా నేడు రాజధానిలో ఆర్. టి. సి. పరిపాలనాలయ కార్యాలయాల ముందు బ్రహ్మాండమైనఆర్.టి. సి. కార్మికుల సభ జరిగింది.

ఉపాధ్యక్షులు శ్రీ హరిహరరావు ఈ సందర్భంగా కార్మికుల సుదీర్ఘంగా ప్రసంగిస్తూ వేతనస్కేళ్ళ విషయంలో కార్మికుల న్యాయపూరితమైన డిమాండ్ల పరిష్కారానికై మధ్యవర్తిత్వానికి సంసిద్ధమని కార్మికులడిమాండ్లను కార్పొరేషన్ నిరాకరిస్తే ఐక్య పోరాటానికి సమాయత్తం గావల్సిందిగా పిలుపు విచ్చారు.

కోశాధికారి శ్రీ అంజూ జోసెఫ్ యూనియన్ డిమాండ్లను వివరించారు. వివాదాన్ని సుదీర్ఘ మధ్యవర్తిత్వానికి సంసిద్ధమని కోరుతూ యూనియన్ పిలుపు విచ్చిన డిమాండ్ల దినాన్ని ఆర్. టి. సి. కార్మికులు అన్ని విభాగాలలోను బ్యాడ్జీలను ధరించి జయప్రదం గావించటం చూసి కడుపు మండి ఓర్వలేక కన్నుకుట్టి నిమి చేయలేక మజ్దూర్ యూనియన్ గూండాలు యూనియన్ కార్యకర్తలపై దాడులు జరిపి తమ నిరర్థక, కార్మిక వ్యతిరేక, విచ్ఛిన్నకర, నివమూరిత వైఖరిని బయటపెట్టుకున్నారు.

బ్యాడ్జీలు ధరించి వెళ్ళిన ఇద్దరు వనంతరావు సుందరలాల్ యూనియన్ సభ్యులు రోడ్‌పై దాడిచేసి బ్యాడ్జీలను కరుకుగాలను తిమివేసి తగలపెట్టారు. బర్కత్‌పురా డిపో డ్రైవర్ భాస్కర్ జాగీరూనియన్ అధ్యక్షులింగ్ బ్యాడ్జీని శ్రీ ఇస్మాయిల్ అరిస్తే దౌర్జన్యం చేశారు.

అయితే ఆర్. టి. సి. కార్మికులు వారికి తగినపాఠంగా బుద్ధిచెప్పి అన్ని విభాగాలలోను బ్యాడ్జీలను ధరించారు.

గుంటూరు - మాచెర్ల బ్రాడ్ గేజ్ కె సర్వే ప్రారంభం

గుంటూరు అక్టోబరు 13

నాగార్జునసాగర్ నుండి ఒంగోలునుండి హైదరాబాద్‌కు కొత్తగా రైలుమార్గం నిర్మించాలనే ఉద్దేశంతో గుంటూరు-మాచెర్ల మధ్య ప్రస్తుతం ఉన్న మీటర్‌గేజ్ మార్గాన్ని బ్రాడ్ గేజ్‌గా మార్చేందుకు సర్వే జరుపుతున్నారు.

ఈ విషయాన్ని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ ఎస్. ఎస్. స్వామినాథన్ చెప్పారు.

కోటియా గ్రామాల్లో ఒరిస్సా అధికార్ల దౌర్జన్యం

హైదరాబాదు, అక్టోబరు 13

శ్రీకాకుళంజిల్లాలోని కోటియా గ్రామాల పరిధిపై ఒరిస్సా అధికారులు వత్తిడులు తెస్తున్నారని నేరిక్కడంపిన అధికారయుత సమాచారంతెలుపుతోంది.

1910లో మద్రాసు ఉమ్మడి రాష్ట్రపు విధ్యుక్త గెజిట్‌ను 21 గ్రామాలు తమవేనని ఒరిస్సా అని అంది. గత సంగతివారందరు వాదించికి తెచ్చిన మిడిమిడి పోలీసులతో వచ్చి ఆ గ్రామాలలో పర్యటించి గ్రామస్థులను దూషించి ఇస్తామని కూడా ఆ అధికారి అన్నట్లున్నారు.

ఆంధ్ర ప్రభుత్వ శిస్తుకన్నా వారు శిస్తు ధరను తగ్గించి గ్రామాలను ఆకట్టుకొనేందుకు ఎత్తుగడలు వేస్తున్నారు.

వారం తెలియచేసింది.

10 రోజుల్లో ఒరిస్సా ప్రభుత్వానికి తమ నిర్ణయాన్ని తెలిపితే గ్రామస్థులను ధోపతులు ధరించమని తెలియజేస్తామని కూడా ఆ అధికారి అన్నట్లున్నారు.

జన సంబంధ శాఖ కొత్త డైరెక్టరు

హైదరాబాద్, అక్టోబరు 18

కర్నూలు జిల్లా కలెక్టరు శ్రీ వి. కె. రావు నిన్న రాష్ట్ర జన సంబంధ శాఖ డైరెక్టరు పార్టీని తీసుకున్నారు.

ఆ శాఖకు ఇంతవరకు డైరెక్టరుగా వున్న శ్రీ వి. ఎస్ రావుని కొత్తగా సృష్టించి చేయబడిన రాష్ట్ర వ్యవసాయ పారిశ్రామిక కార్పొరేషన్ డైరెక్టరుగానియమితులైనారు.

విద్యుత్ ఉద్యోగుల ఆందోళన

41 మంది యు.డి.సిల సస్పెన్షన్: కృష్ణా, గుంటూరు పశ్చిమ గోదావరి జిల్లాల్లో

(విశాలాంధ్ర విలేకరి)

ఏలూరు, అక్టోబరు 18

తమ కోర్కెల సాధనకై నిబంధనల మేరకు పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తిబోర్డు రెగ్యులర్ ఉద్యోగులపై ప్రభుత్వం పగ సాధింపు చర్యలు ప్రారంభించింది.

కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరిజిల్లాలలోని 41 మంది అప్పర్ డివిజన్ గుమాస్తాలను పనినుండితొలగిస్తూ పైఅధికారులు నేడు ఉత్తర్వులు జారీ చేశారు. అనేకమంది తాత్కాలిక ఉద్యోగుల్ని పర్మనెంట్ చేశారు.

ఏలూరులో నల్లరు అప్పర్ డివిజన్ గుమాస్తాలను సస్పెండుచేస్తూ, ఏలూరు గుమాస్తాలకు ధార్జ అప్పగించవలసిందిగా ఉత్తర్వులు జారీ అయినాయి.

సస్పెన్షన్‌కు గురయిన అప్పర్ డివిజన్ గుమాస్తాలలోని ధార్జీ తీసుకోవటానికి ఏలూరు గుమాస్తాలు సమ్మతించలేదు. వలిచంగా డిప్యూటీ చీఫ్ ఇంజనీర్‌కు ధార్జ అప్పగించారు.

సస్పెన్షన్ తాలీకులు రాగానే విద్యుత్ బోర్డు ఉద్యోగులు పనులనుపరిశీలించాలనుకున్న నిరసన ప్రదర్శన జరిపి నిరాదాలు చేశారు.

గ్రీన్ కోటీశ్వరునితో జాక్వెలిన్ కెన్నెడి వివాహం

న్యూయార్క్, అక్టోబరు 18

అమెరికా మాజీ అధ్యక్షులు స్వర్గీయ కెన్నెడి సతీమణి జాక్వెలిన్ కెన్నెడి గ్రీకుదేశపు కోటీశ్వరుడు అరిస్టోటిల్ ఓనాసిస్‌ను వివాహంలో వివాహమాడుతుందని అధికారయుతంగా ప్రకటించబడింది.

ఈ ప్రకటనను జాక్వెలిన్ కెన్నెడి తల్లి దేనికి, ఈ ప్రకటన కెన్నెడి కుటుంబీకులకు, దగ్గరి స్నేహితులకు ఆశ్చర్యాన్ని కల్గించింది. ఓనాసిస్ కెన్నెడి కుటుంబీకుల స్నేహితుడు. ఆయన 1906 లో జన్మించాడు. 62 సంవత్సరాల వుంటాడు. ప్రపంచంలోని మిక్కిలి ధనవంతుల్లో ఈయన ఒకడు. 1960 లో తన భార్యను విడాకులిచ్చాడు.

జాక్వెలిన్ వయస్సు 39 సంవత్సరాలు వుంటుంది.

పాక్ కు టాంకులు

—అమెరికా ప్రయత్నాలు

వాషింగ్టన్, అక్టోబరు 18

పాకిస్తాన్‌కు సైనిక శక్తిని పెంపొందించేందుకుగాను పాకిస్తానుకు 200 పాటన్ టాంకులను అమ్మేందుకు అమెరికా ప్రయత్నాలు సాగిస్తున్నట్లు వాషింగ్టన్ పోస్ట్ అనే పత్రిక నిన్న ప్రకటించింది.

పాక్‌లో అమెరికా రాయబారి పెంబర్టన్ ఓల్డ్ పాక్‌కు పాటన్ టాంకులను అమ్మాలనిగా మిగతా దేశాలను కోరుతున్నట్లు ఈ పత్రిక రాసింది.

ఈ వార్తపై ఇంతవరకు అమెరికా విదేశాంగ శాఖ నుండి ఎట్టి అధికార ప్రకటనా వ్యాఖ్యానం లేదు.

ఎండ్రిన్ పోసి వ్యవసాయ కార్మికుని ఘోర హత్య

వరంగల్ జిల్లా జంగాఓన్ తాలూకాలో

జంగాఓన్, (వరంగల్) అక్టోబరు 18

జంగాఓన్ తాలూకా కల్వలపల్లిగ్రామ స్థుడు [illegible]దయ్య అనే 18 సంవత్సరాల యువవ్యవసాయ కార్మికుడు ఈ నెల 18 వ తేదీన గొంతుకలో బలవంతంగా ఎండ్రిన్ పోసి ఘోరంగా హత్య చేయబడ్డాడు.

నారాయణపురం హేమ్లెట్ తింగంకు చెందిన దొడ్డు వీరారెడ్డి [illegible] చేయించాడు.

యాదయ్యగొంతులో బలవంతాన కేవర వెంకటేశ్వరం ఎండ్రిన్ పోశాడు. వీరారెడ్డి, కిష్టారెడ్డి (తమ్ముడు) వెంకటయ్య, త్రిమ్మాలు, బాగా నిలిపితిలు యాదయ్యను కదలకుండా పట్టుకున్నారు.

యాదయ్య తన పట్టం జరుపుకుంటానని వీరారెడ్డి అడిగినప్పుడు యాదయ్యను పట్టిస్తానని బెదిరించాడు. వీరారెడ్డి ఎప్పుడూ తన యాజమానిని తప్పు పట్టాలని తప్ప వారికి ఎవరూ చెప్పలేదు.

పాపయ్య వెంకటయ్య జంగాఓన్ డి. ఎస్. పి. కి విచారణ పెట్టాలని.

కమ్యూనిస్టు నాయకులు యువకుడు గోపాలరావు పలా నర్సారెడ్డి అప్పలా పాయ్యలు [illegible]

మితవాద పార్టీలతో నిరంతర పోరాటం; ప్రజాతంత్ర అభ్యుదయకర శక్తులతో ఐక్యత

బీహార్ కమ్యూనిస్టు మహాసభ దీక్షాధారణ

కతిహార్, అక్టోబరు 18

ప్రస్తుత రాజకీయ పరిస్థితులదృష్ట్యా కమ్యూనిస్టుపార్టీ అన్ని అభ్యుదయకర ప్రజాతంత్ర పార్టీలన్నిటితోనూ కలిసి అధికారాన్ని హస్తగతం చేసుకునేందుకై కృషిచెయ్యాలని, జన సంఘ్, స్వతంత్రపార్టీలవంటి మతవాద, మితవాద అభ్యుదయ నిరోధక పార్టీలతో నిరంతర పోరాటం సాగించాలనీ భారత కమ్యూనిస్టుపార్టీ బీహారుశాఖ తన వార్షిక సమావేశంలో నిన్న యిచ్చట తీర్మానించింది.

అయిదు రోజులపాటు జరిగే యీ మహాసభ గత శనివారంనాడు ప్రారంభమైంది.

ఒకవంక కాంగ్రెసు మరో వంక వామపక్ష శక్తులు మోహరించియున్న యీ తరుణంలో మూడవ సంఘటన ఎర్పడటం అనివార్యమైనట్లయితే దారితప్పుతుంది, అందుచేత భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ, ప్రజాతంత్ర శక్తుల సంఘటిత పరచేందుకై తీవ్రకృషి జరపాలనీ, అందుకుగాను అవి బలీయమైన రాజకీయ, ప్రజా ఉద్యమాలు నిర్మాణానికి పూనుకోవాలని సూచించింది. అభ్యుదయ నిరోధకులు రెచ్చగొట్టే కుల మత భేద భావాలను సాధ్యమైనంతగా తూర్పార పట్టాలనీ, పీడిత తాడిత ప్రజలకు సమూల హక్కులను సాధించేందుకై తమ రాజకీయ పోరాటాలనీ కూడా సమావేశం అభిప్రాయపడింది.

జాతి భద్రతకోసం పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, జాతీయ సమైక్యత మత్స్యపక్షి రహిత విధానం, అభివృద్ధి విధానాలను బలపరచాలని సమావేశం సూచించింది.

మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీతోను ఎస్. ఎస్. పి., పి. ఎస్. పి. రివిజనిస్టు సోషలిస్టు వార్తలతోను సంఘటిత సన్నిహిత సంబంధాలను పెంచుకోవాలని సమావేశ సూచించింది.

మహామా గాంధీప్రసాద్ మంత్రివర్గ పతనానంతరం బీహారులో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పేరి పడ్డదనీ, తక్షణ ఎన్నికలు జరపాలనీ, అంటూ [illegible]

(మిగతా 2 వ పేజీలో)

జల్పాయిగురి జిల్లాలోనే 20 వేల మంది మరణం

బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి.సి. సేన్ వెల్లడి

కలకత్తా, అక్టోబరు 18

పశ్చిమబెంగాల్లోని కొన్ని ప్రాంతాలు పూర్తిగా కొట్టుకు పోయినందున ఒక్క జల్పాయిగురి జిల్లాలోనే మృతుల సంఖ్య 20 వేలకు చేరవచ్చునని పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ నిన్న యిక్కడ చెప్పారు.

నిరిగురిజిల్లాలో జరుగుతున్న వరద బాధిత సహాయ కార్యక్రమాలను సమన్వయ పరిచే కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్న శ్రీయుత్సు హెడ్ ప్రత్యేక సమాచారం ఆధారంగా శ్రీ సేన్ యీ విషయం వెల్లడించారు. ఉత్తర బెంగాల్ యావత్తూ ఎంతటి విధ్వంసానికి, వినాశానికి గురైనదో మానవ మేధస్సుకు అందని విషయమని శ్రీ సేన్ చెప్పారు. అక్కడి ప్రజానీకం ఎదుర్కొంటున్న కష్టనష్టాలు వర్ణనకు అతీతంగా ఉన్నాయని కూడా అన్నారు.

రాష్ట్ర వరదబాధితుల సహాయ సంఘానికి నాయకత్వం వహిస్తున్న శ్రీ సేన్, సహాయ కార్యక్రమాల కోసం తాము చేపట్టిన 25 లక్షల రూపాయల సహాయ కార్యక్రమానికి ధారాళంగా తోడ్పడవలసిందని ప్రజలను విజ్ఞప్తి చేశారు.

వరద బాధిత ప్రాంతాలకు యీ సంవత్సరానికే ఒక లక్ష 25 వేల రూపాయల విలువైన దుస్తులు, దుప్పట్లు పంపినట్లు తెలిపారు.

గవర్నరు పర్యటన

వరద బెంబేతో తుఫాన్‌గంజ్ ప్రాంతంలోని పశ్చిమ ప్రాంతాలలో పశ్చిమ బెంగాల్ గవర్నరు నిన్న పర్యటించి, దుంపిల్లలను పాలు దప్పాలని గవర్నరు ప్రజలను హెచ్చరించారు.

బహిరంగసభలో ప్రభుత్వం ఉత్తర బెంగాల్ అభివృద్ధికిగాను తయారు చేసిన బృహత్పథకాల విషయమై ఏంచేశారని విలేకరులడిగిన ప్రశ్నకు జవాబిస్తూ అటువంటి ప్రణాళిక అంటూ ఒకటేదైనా ఉంటే దాన్ని అమలు పరిచేందుకు తాను తప్పక కృషిచేస్తానని గవర్నరు చెప్పారు.

వివిధ ప్రాంతాల్లో వివిధ రాజకీయపార్టీల వారు గవర్నరుకు వినతిపత్రాలు సమర్పించారు.

బస్సు ప్రమాదంలో ముగ్గురి మృతి

కడప సమీపంలో

కడప, అక్టోబరు 17

ఇక్కడికి 15 మైళ్ళదూరంలో వున్న గువ్వలచెర్వు సమీపంలో ఈరోజు పాయింట్రం జరిగిన బస్సు ప్రమాదంలో ముగ్గురు ప్రయాణీకులు మరణించారు.

EDUCATIONAL

"Account test-Andhra Pradesh Questions/Answers; Summaries are available for; - Subordinate officers: Parts: I; II; Executive officers: P.W.D. Zilla Parishad tests; Revenue test Part I; and Criminal judicial tests (All Parts).

Apply ACCOUNT TEST INSTITUTE, MADRAS-8"

వరుసకు విషాహారం పెట్టిన అల్లుడు

నెల్లూరుజిల్లాలో ముగ్గురి మృతి

హైదరాబాదు, అక్టోబరు 17

నెల్లూరుజిల్లా మామిడిపల్లి గ్రామంలో ఈనెల 12 వ తేదీ ఒకడు విషాహారాన్ని పెట్టి తన మామ, మరో ఇద్దరినీ చంపేశాడు.

కూతురును వంద విరాకరించినందుకు కోపోద్రిక్తుడైన అల్లుడు ఈ దుర్కార్యానికి పాల్పడ్డాడు.

రు. 125 కన్నా తక్కువ ధరకు చెఱకు సరఫరా చేయరాదు

చెఱకు ఉత్పత్తిదారుల నిర్ణయం

తణుకు, అక్టోబరు 13

టన్నుకు చెఱకు రు. 125 కన్నా తక్కువ ధరకు సరఫరా చేయకూడదని తూర్పుగోదావరిజిల్లా తణుకులో నిన్న జరిగిన చెఱకు ఉత్పత్తిదారుల సమావేశం నిర్ణయించింది.

చెఱకుకు సరియైన ధర లభించేవిధంగా ఉత్పత్తిదారులంతా సమాయత్తం కావాలని ఆంధ్రప్రదేశ్ చెఱకు ఉత్పత్తిదారుల అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎం. భావన్నారాయణ ఉద్బోధించారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత శ్రీ రామచంద్రరావు అధ్యక్షత వహించారు.

పండదారకు వివిధమైన నష్టాలకు న్యాయమైన పరిహారం సరఫరా చేయాలని శ్రీ భావనారాయణ అన్నారు. శ్రీ రెడ్డి వెంకట సత్యనారాయణ వందన సమర్పణతో సభ ముగిసింది.

రాష్ట్ర ప్రభుత్వ వైఖరి

చెఱకు ధరను హెచ్చించి సిఫారసు రాష్ట్ర ప్రభుత్వం చేయబోవని తెలిసి వచ్చింది. మిల్లులనుండి అదనంగా 10 శాతం పండదార వేరిచేయాలనే నిర్ణయం వల్ల ఇది సాధ్యపడదని పాలకులు భావిస్తున్నారు.

టన్నుకు రు. 125 చెల్లింపు

షరతు పై చెఱకు సరఫరా

చల్లపల్లి ఏరియా వుత్పత్తిదారుల సంఘం విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబరు 17

మిల్లు యజమానులు టన్ను చెఱకుకు రు 125 ధర చెల్లించినపుడే చెఱకు సరఫరా చేయాలని, అందుకు అనుగుణంగా ఈ నెల 20 వ తేదీన విజయవాడలో జరిగే రాష్ట్ర చెఱకు ఉత్పత్తిదారుల సదస్సు కార్యాచరణ రూపొందించగలదని ఆశిస్తూ చల్లపల్లి సుగర్ ఏరియా చెఱకు వుత్పత్తిదారుల సంఘం నేడు ఒక ప్రకటనలో తెలియజేసింది.

క్రియాశీలక రంగంలేని అధ్యక్షురాలు, మాజీ ఎంపీ దాసరి రామరత్నమ్మ, మాజీ ఎంపీ దాసరి బాస్కరరావు తమ ప్రకటనలో చెఱకు ఉత్పత్తిదారుల గౌరవప్రదంగా వసూళ్ళు ఇప్పించేందుకు సమర్థంగా పనిచేస్తారని ఆశిస్తూ ఈ క్రింది విధంగా తెలియజేశారు:

ధరల దేశంలో తరచు పండ్లకు గుర్తు అవుతున్న వాణిజ్య పంటల్లో చెఱకు పంట ఒకటి. ఇందుకు కారణం, ప్రభుత్వం చెఱకుధర నిర్ణయించడమే తరచు తమకు రిక్తమన్న అసంతృప్తి వైఖరి అని చెప్పక తప్పదు. ప్రభుత్వం పండదారమిల్లు యజమానుల వత్తిడికి లోనై చెఱకుధర నిర్ణయించడంలో చెఱకు ఉత్పత్తిదారుల గిట్టుబాటుగాని సమస్యలు నిర్ణయించే పద్ధతి కోసం మిల్లు యజమానులు చెఱకుఉత్పత్తిదారులకు పైకం చెల్లించడంలో తరచు కోర్టుకు రావాల్సిన పరిస్థితి ఏర్పడడం జరుగుతోంది. దీని పరిణామంగా చెఱకు ఎండబెట్టి విస్తీర్ణం తగ్గిపోవడము, తద్వారా చెఱకు ఉత్పత్తి పెంచుదామని 1. 4 సంవత్సరాల క్రితం వరకు ప్రకటించడం. అది చూచి తరిగి ఉత్పత్తి ఉత్పన్నానికి చేరుకునే సరికి తిరిగి ధరలు తగ్గించడం. ఇవి గత 10 సంవత్సరాల నుండీ జరుగుతూ వచ్చిన విషయం.

ఈ సంవత్సరమైనప్పటికి గిట్టుబాటైన ధర లభిస్తుందనే ఆశతో మొత్తం భారత దేశంలోనూ ఆంధ్రప్రదేశ్ లోనూ రైతులు ఎక్కువ భూమిని చెఱకు సాగుకు పెంచారు. 63.64 సంవత్సరాలలో చెఱకు సాగుబడి పెంచుదామని ఎకరానికి సుమారు రు. 1750 వరకు అప్పు పెట్టుబడి పెట్టి విస్తీర్ణం పెంచారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ విశ్వవిద్యాలయం కూడా అంగీకరించినదే. చెఱకు పంట విస్తీర్ణం పెరిగిన అదను చూచుకొని, తమ మిల్లులకు యీ సీజనులో చెఱకును సరఫరా చేయడానికి ఎంత ధర మిల్లు యజమానులు 63.64 సంవత్సరం వరకెంత చెల్లించారో దీనితో పోల్చి చూచి తగ్గించారు. ఇదే విధంగా చెఱకు ఎండబెట్టి విస్తీర్ణం తగ్గిపోవడము, తిరిగి చెఱకు ఉత్పత్తి పెంచుదామని 1. 4 సంవత్సరాల అక్కడ వరకు ధరలు ప్రకటించడం. అది చూచి తి

మార్క్సిస్టు పార్టీవారి అరాచక చర్యలు

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బి. ధర్మభిక్షం ఖండన

నల్గొండ, అక్టోబరు 17

నల్గొండజిల్లా సూర్యాపేట పరిసర గ్రామాలో మార్క్సిస్టు పార్టీవారు ప్రజానీకంపై జరుపుతున్న దాడులను ఖండిస్తూ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బి ధర్మభిక్షం ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు.

అక్టోబరు 1 న విజయదశమిసందర్భంలో మార్క్సిస్టుపార్టీవారు కమ్యూనిస్టు పార్టీకార్యకర్తలపై అనుమానాలు ఉన్నప్రజలపై దండయాత్ర ఆరంభించారు. సూర్యాపేట తాలూకాలోనికొత్తపల్లిగ్రామంపై 50 మంది ఆయుధధారులను కర్రలతో, ఈటెలతో, కారం పొట్లాలతో, సమీప గ్రామమైన పరసాయిల్లినుండి దింపారు. వారు కొత్తపల్లి గ్రామస్థులను కొందరిని కదుపుతూ "ఊరేగింపు చేశారు. ఆ ఊరేగింపులో అక్కడి కార్యకర్తలను వ్యతిరేకంగా రెచ్చగొట్టు విధానాలిచ్చారు. అయినప్పటికి ప్రజలు రెచ్చిపోలేదు.

ఇండ్లపై రాళ్ళుపడ్డి బయటికి వెళ్ళిన వారిపై బరిసెలతో పెట్టారు. ఈ సమయంలో 6, 7 మందికి తీవ్రంగా గాయాలు తగిలి అప్పటికే చేర్చబడ్డారు. సుమారు 26 మంది అరాచకులు అరెస్టయ్యారు.

ఈ సంగతి తెలిసి జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి బి. ధర్మభిక్షం, తాలూకా కౌన్సిల్ కార్యదర్శి జి. పిచ్చిరెడ్డి, సామి సులారెడ్డి, అలియయ్య యీ నెల 6 వ తేదీన కొత్తపల్లివెళ్ళి విచారించారు.

గ్రామంలో రైతులపై సాగుచేసు ఉంటున్న భూములను స్వాధీనం చేసుకుంటూ భూస్వాముల దౌర్జన్య దర్పాలను వారికి మార్క్సిస్టునాయకుల తోడ్పాటును గ్రామస్థులు వివరించారు.

ఈ పనులన్నీ మార్క్సిస్టు నాయకులైన యల్లన్న, వంగ్రా రెడ్డి నాయకత్వాన కొత్తపల్లిలో జరిగినవి. ప్రక్కనే వున్న పరసాయిల్లి గ్రామంనుండి గంగులు నాయకత్వాన విరిచర్యలను నడిపిస్తూ దనాదాడిలో పాల్గొనుటకు 50 మందిని రాడిచి వచ్చి దాడి జరిపారు.

పై ఘటనలను పరిశీలిస్తే సాధారణంగా రైతులమధ్య వస్తున్న సమస్యలను, నాయకులైనవారు వస్తుదాటు చేయుటకు ఇదుగు, కాపే ఒకవర్గం చేరి రాజకీయకక్షలు తీర్చుకొనుటకు ఇలాంటి హేయకృత్యాలకు తలఒగ్గుచున్నారని స్పష్టం చేశాను.

పై ఘటన జరిగిన రోజుల్లోనే పెపైదు 80 వ తేదీన శ్రీ కందుల గున్నారెడ్డి (మార్క్సిస్టు) నాయకత్వాన స్థానిక కమ్యూనిస్టు కార్యకర్తలైన అంకిరెడ్డిపై గొడ్డళ్ళతో దాడిచేసి హత్యకుయత్నించారు. దాడిలో అంకిరెడ్డి తలనగిలి పోయింది. దీనికి ప్రధాన కారణము అంకిరెడ్డి, చిన్నవెంకటరెడ్డి వారలనాయకత్వాన అవని ఇంకాను కొన్నసంవత్సరాలనుండి పోలీసు అడుకత్తెకు విన్నించారనుండి తిరుగుచూ వేదం చెయుచున్నారు. ఆ భూమి నీ కాకేయాలని కొందరిని రెచ్చగొట్టి, తన్ని బ్రాగించి భూమిపై దాడికివెళ్ళి తిరోగమనం సాగించారు. అద్భుత అనుకుమొందిన పెద్దగా దాడుగాడు. అకస్మాత్తుగా రౌడీల ద్వారా గున్నారెడ్డి నాయకత్వాన దాడిచేసి అంకిరెడ్డి, ఉపేంద్ర రెడ్డి గాయాలను గాయపరిచారు.

విషయ నల్లగొండ పోస్టుఆఫీసులో విశిష్ట పొందుచున్నారు. పై ఘటనలను సమర్థిస్తూ విస్తరణకాలు సుమారుగా తగ్గినవారు లేక మార్క్సిస్టులనుకుంటున్న సుందరయ్య అనుయాయులు నివర్గ పోరాటానికి, బంగారు దున్నుకుంటున్న పేదలు, అట్లాగే కొత్తపల్లిలోని దెవుని భూమిని దేవున్న రైతులు మరియు కమ్మరి వారి భూమికి కౌలు యధాప్రకారం రాబట్టిన పేదలు వీరికి ప్రధాన శత్రువులా? నిన్న ఈ విజయానం వల్ల నల్లగొండ గూడెంలోని అధిక సంఖ్యాకులైన మార్క్సిస్టులారి సమ్యుడు, కమ్యూనిస్టు వార్లలో చిన్నబంధరెడ్డి, అంకిరెడ్డి, వీరారెడ్డి నాయకత్వాన చేరిపోయారు. అట్లాగే కొత్తపల్లిలో ఇంద్రారెడ్డి సరిఎంచగా గెడుచున్న కారణులైన అధికసంఖ్యాకులు భారత కమ్యూనిస్టుపార్టీలో చేరారు. ఈ కారణంగా ఉగ్రవాదులు రైతులపై ప్రజలపై దాడులు సాగిస్తున్నారు.

కనుక ఈ అరాచకవాదుల చర్యలను అదుపులో పెట్టాలని ప్రజానీకానికి జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బి. ధర్మభిక్షం విజ్ఞప్తి చేస్తున్నారు.

శ్రీ ఎ. సి. రమణయ్యకు వీడ్కోలు

మంగోలియా వెళ్ళే సందర్భంగా

రాజమండ్రి అక్టోబరు 18

రాజమండ్రి సభల కమ్యూనిస్టు సమితి కార్యదర్శి (ఎడ్ యూనియన్ నాయకులు శ్రీ ఎ. సి. రమణయ్య సుమారు పది రోజులు మంగోలియా దేశంలో సర్వటించుటకు వెళ్ళే సందర్భంలో నిన్న సాయంత్రం వెళ్ళారు.

ఈ సందర్భంలో రాజమండ్రి రైల్వే స్టేషన్‌లో శ్రీయుతులు కంగల కరిమిలూరి గార్లకు ముఖ్యులు, అంబళ్ళ సూర్యారావు, వీరు మరియు శ్రీ రమణయ్యకు పుష్పమాలలు సమర్పించి వీడ్కోలు నిచ్చారు.

వలస విధానం ప్రపంచ శాంతికి ప్రమాదకారి

శాంతి సంఘ కార్యదర్శి ఉద్ఘాటన

నెల్లూరు, అక్టోబరు 16

ప్రపంచంలో వలస విధానం, నయా వలస విధానం అమలులో వున్నంతకాలం ప్రపంచ శాంతిని సాధించటం అసాధ్యమని అఖిలభారత శాంతి సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ చిత్తబిశ్వాస్ పేర్కొన్నారు.

అఖిల భారత శాంతి సంఘం నెల్లూరు శాఖ ఆధ్వర్యాన ఈ నెల 11 వ తేదీ సాయంత్రం నెల్లూరు పర్వతనెలు వండు లీడులో బహిరంగసభ జరిగింది. పార్లమెంటు సభ్యులు శ్రీ రేపాల దశరథరామిరెడ్డి అధ్యక్షత వహించారు. అఖిల భారత శాంతి సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ చిత్తబిశ్వాస్ ప్రపంచ శాంతి అను విషయంపై మాట్లాడారు.

ప్రపంచంలో వలస విధానం అమలులో వున్నంతకాలం, ప్రపంచం వివిధ మిలిటరి స్థావరాలకు వినియోగపడుతూ వున్నంతకాలం ప్రపంచ శాంతికి ప్రమాదం పొంచివుంటుందని, వివిధ దేశాలు సరిసమాన హక్కులు కలిగివుండి ఎస్తితి వున్నప్పుడే యుద్ధ ప్రమాదం తప్పుతుందని అంతదనుక యీ శాంతి ఉద్యమం అను సందేశాన్ని వివిధ ప్రాంతాలకు విస్తరింపజేయవలసి అవసరం వున్నదని శ్రీ బిశ్వాస్ అన్నారు.

ప్రపంచంలో బలాబిక్యతగల దేశాలు తమ తమ విధానములను పునరాలోచించుకోవాలని చూస్తున్నారని కొంత యోచిస్తున్నారంటే తాత్సారం చేసుకోలేకుండా వున్నారని అధ్యక్షులు శ్రీ దశరథరామిరెడ్డి అన్నారు. వ్యక్తి అస్తి విధానం వున్నంత కాలం యుద్ధ ప్రమాదముంటుందని జరిగిన యీ వ్యక్తి అస్తి విధానం అందు అంతమైనదని అధ్యక్షులు తమ శాంతి ఉద్యమంలో నమ్మకం యేర్పడవలసిన నెల్లూరు శాంతి సంఘ అధ్యక్షులు శ్రీ పి. అనంతరామయ్య అన్నారు.

అంతకు ముందు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ శాంతి సంఘం యీ రాజకీయ పార్టీకి అనుబంధంకలదని సంస్థ కాదని అన్నారు. సదస్సులను తేదీలను జరిగింది.

అక్రమనిల్వల స్వాధీనంలో జాప్యం

రాజమండ్రిలో రాజకీయ నాయకుల ప్రాబల్యం

రాజమండ్రి, అక్టోబరు 21

ఇటీవలస్థానిక సబ్‌కలెక్టరు 1. 20. 21 వ్యాధులలో కొన్నిచిత్రం మూడాలలోనూ, వంతదారపాళ్ళలోను తనిఖీ చేసారా పెద్ద తేడాలు కనిపించినట్లుకేరింది. తనికి చేసిన కొట్లలోని చిత్రం. వందదారు లనుస్థానిక కో ఆపరేటివ్ స్టోర్సుకి స్వాధీనం చేయుచు నదను డీలర్లకి లాకీసుల సంగారు, ఆవస్తువులు ఇంకనూ ఆ తాకీసుల దాఖలా నమూనను వసరపడవస్తు తిరుగుతోంది. ఈ వర్తకుల పక్షమునో సబ్‌కలెక్టరుకి పార్లమెంటు కానసభ్యులూ సిఫార్సు చేసినట్లు తెలిసింది. అంతేగాక మంత్రివర్గానుసూనూ కొందరు ప్రముఖులు వెళ్ళి ఈ కేసును మాపి చేయించడానికి పూనుకున్నట్లుగా తెలిసింది.

స్థానిక చిత్రం వర్తకుల సంఘ కార్యదర్శి, తదితర దుకాణదారులపై లోగడ దాడిచేసి స్పెషల్ పి. ఐ. డి. వారు పెట్టిన కేసులనుగూడా దిన్నర్లు వగైరా రాంధ్యారా ఎ. ఎ. ఎ. వగైరా లధిస్తాన్లు కొంతమంది ప్రోత్సర్లద్వారా ఇన్‌ఫ్లుయన్స్ చేసినట్లు నమ్మకంగా తెలుస్తోంది.

రాజమండ్రిబ్రిడ్జి యజమానుల సంఘ కార్యవర్గ సమావేశం

రాజమండ్రి, అక్టోబరు 12

రాజమండ్రి టోల్ బ్రిడ్జ్ యజమానుల కార్యవర్గ సమావేశం యీనెల 8 వ తేదీన శ్రీ రంది వెంకట్రావు అధ్యక్షతన జరిగింది.

నంగు అధ్యక్షులు శ్రీ గుర్లంక ముత్యం రాజు మాట్లాడుతూ సుమారు 10 మాసాల నుండి వందదారు కోటా లేనందువల్ల దాదాపు యజమానులు గుర్రవలసి వస్తుందని అన్నారు.

అంతరం శ్రీ యుతులు రంధి వీర వెంకట్రావు అబ్దుల్ అహ్మద్, యార్లగడ్డ కృష్ణ, నూరి సుబ్బారావులు మాట్లాడారు.

ఇటీవల కేంద్రప్రభుత్వం 10 శాతం పెంచిన వందదారనుబట్టి బ్రిడ్జ్‌పై పోలీసుల నక్షలు చేయవలసినదిగా రాష్ట్రప్రభుత్వం వారికి తెలియజేయవలసిందిగా అవసరం తీర్మానం చేశారు.

పాతపాడు సంతలో పోలీసుల అక్రమ వసూళ్ళు

భీమవరం, అక్టోబరు 11

నర్సాపురం తాలూకా పాతపాడు గ్రామంలో ప్రతిసంగళవారం పెద్ద చేసంత జరుగుతుంది. ఈ సంతలో కొనుగోలుచేసిన చేపలను రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు ఎగుమతి చేస్తారు.

సంతకన్న వసూలుచేసే కంట్రాక్టు దార్లు దోపిడీ కమ్యూనిస్టుపార్టీ ఎమ్మెల్యేగారి అరెస్టుకు సంగతి విశాఖాంధ్ర వారపత్రిక తెలిసినదే. ప్రతి మంగళ వారము మోగుతున్న గ్రామ పోలీసస్టేషన్ నుండి ఇద్దరు కానిస్టేబుళ్ళు రావడం, దూషణలు గుంజాలోపడం కూడా అరికట్టబడింది సంతలో పోలీసువారు చేసే జులుంపై గురించి, నర్సాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టరు భీమవరంలో సూచన చేసి యున్నట్లుగా డి. యస్. పి. (నర్సాపురం) కు తెలియజేయుట జరిగింది. కాని కానిస్టేబుల్ ప్రవేశం రావడం మానూరు చేయక ఇప్పుడు గుంజాలోపడం తిరిగి కొనసాగుతూనే వుంది.

పోలీసులు సంతకు వచ్చి రేపు పాటవారితో కలసి అక్రమంగా ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నారని కమ్యూనిస్టు కార్యకర్తలు ఎదుర్కొన్నారు.

కానిస్టేబుళ్ళు స్థానికులో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కొల్లాటి వెంకటేశ్వర్లు ప్రతివారం సంతకు వచ్చి పోలీసులకు అడ్డుగా యుంటున్నారు. ఆ ఉపాధ్యాయునికి రేపులు అనేవారూ వారూ పుచ్చుకుంటున్నారని తెలియజేస్తున్నారు.

అక్రమ దోపిడి నాశిస్తున్న పోలీసులపైన చేపలు కొల్లాటి వెంకటేశ్వర్లపైన అధికారులు దృష్టి పెడి, తమ వ్యక్తులు కలుగచేయవలసివుంది. పోలీసుల అనవసర దర్శనము ఇన్నాళ్ళుగానుండు రోస్టుమాంగాతెలియజేయుచున్నారు ఏవిధమైన దర్శ తీసుకోలేదు. పేద చిన్న వర్తకులపైన అక్రమంగా, అన్యాయంగా దోపిడి చేయకోవడం మాని ప్రజల పన్నులు చెందుచున్నారు. (ఎ. సం.)

7½ టన్నుల బరువు మోసే ట్రక్కు విడుదల

విజయవాడలో

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, అక్టోబరు 16

ప్రీమియర్ ఆటోమొబైల్స్ రిమిటెడ్ వారు తయారుచేసిన 7½ టన్నుల బరువు మోసే డాడ్జి రాకెట్ ట్రక్కులను నేడిక్కడ జాతీయ సమ్మేళన శ్రీ టి. ఏ. యస్. నరసింహారావు ప్రారంభోత్సవం చేశారు.

ఈ ట్రక్కుల నంపిణీ విజయవాడ బెజవాడ మోటారుస్టోర్సువారు. ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా జరిగిన సభకు తిరువతి తిరుమల దేవస్థానం బోర్డు అధ్యక్షులు శ్రీ ఏ. యస్. అప్పారావు అధ్యక్షత వహించారు.

కార్యక్రమం ప్రారంభంలో బెజవాడ మోటారుస్టోర్సు యజమాని పి.ఇ. ఇంగిలు శ్రీ ఏ. వి. రామయ్య స్వాగతం చెప్పారు.

విజయవాడలో ఉచిత వైద్యశాలలు

కృష్ణా పుష్కర సందర్భంగా

విజయవాడ, అక్టోబరు 16

విజయవాడ పట్టణ హోమియోపతి వైద్య సంఘాధ్యక్షులు కృష్ణా పుష్కర సందర్భములో అనేక ఉచిత వైద్యశాలలు స్థాపించబడినవి. ఇవి యీ నెల 12 నుండి 16 వ తేదీవరకు నడుపబడును. కెనాల్ రోడ్డులో శ్రీ కన్నెన చిదానందస్వామి వారి ఇంటిలో ఉచిత వైద్యశాలను శ్రీ యస్. వి. నరసయ్య (ఆంధ్రప్రదేశ్ హోమియోపాథిక్ వైద్యులు) ప్రారంభోత్సవము జరిపి. తర్వాత జరిగిన సభలో ఎందరు మాట్లాడారు. కార్యక్రమ సందర్భ సమర్పణతో సభ ముగిసినది.

చిత్తూరు జిల్లాలో 6 వేల టన్నుల మొక్కజొన్నలు

అమరావతి, అక్టోబరు 16

చిత్తూరుజిల్లాలో 6 వేల టన్నుల మొక్కజొన్నలను ఆంధ్ర ప్రభుత్వం సప్లయి చేస్తుందనిగా తలెత్తిన ఫిర్యాదు వారికి తెలియజేశారు.

అలూమినియం సహకార ఫ్యాక్టరీ ఎన్నికలు

రాజమండ్రి, అక్టోబరు 15

అల్యూమినియం కార్మిక కోఆపరేటివ్ ఫ్యాక్టరీ లిమిటెడ్ సర్వసభ్య సమావేశం నేడు జరుగగలదు. సమావేశంలో మూడవ సంవత్సరానికి అధ్యక్షులుగా జనసమ్మతులు శ్రీ ఎల్లూరి వెంకట్రావు. ఉపాధ్యక్షులుగా శ్రీ ఎల్లూరి సూర్యారావు, సభ్యులుగా గొల్లమిల్లి నూకరాజు, కె. సత్యనారాయణ, కె. సత్యనారాయణ, కె. సత్యనారాయణ

విజయవాణి

1968, అక్టోబరు 19 శనివారం

రాజోలిబండ ప్రాజెక్టు

ఇరిగేషన్ ప్రాజెక్టుల రక్షణ, మరమ్మతు వగైరా సమస్యలు ప్రధానంగా సాంకేతిక నిపుణుల పరిష్కరించాలసినవి. తక్షణమే అవసరమైన చర్యలను అమలు జరిపితే పంట చేలకు నష్టం జరుగదు. రైతాంగం ప్రయోజనాలు నెరవేరుతాయి.

కాని రాజోలిబండవంటి రెండు రాష్ట్రాలకు చెందిన ఉమ్మడి ప్రాజెక్టుల కాల్వలకు గండ్లు పడినపుడల్లా త్వరగా మరమ్మతులు జరగక పోవడం, పంటచేలకు నష్టం వాటిల్లినందుకు రైతాంగం ఆందోళన చెందడం మామూలై పోయింది. అందువలన ఈ సమస్యను తక్షణం పరిష్కరించవలసివుంది.

రాజోలిబండ ప్రాజెక్టు నిర్మాణం హైదరాబాద్ సంస్థానం హయాంలో ప్రారంభమయింది. భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడిన తర్వాత మైసూరు - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులతో కూడిన ఉమ్మడి బోర్డు ఆధ్వర్యాన నిర్వహించబడుతున్నది.

ఈ ప్రాజెక్టు హెడ్‌వర్క్స్ మైసూరు రాష్ట్రంలో వుంది ప్రాజెక్టు కాల్వ 70 శాతం ఆంధ్రలో ప్రవహించుతున్నది. లభించే పదిహేడు శతకోటి ఘనపు అడుగుల నీటిలో 95 శాతం ఆంధ్ర ప్రాంతంలో వినియోగపడుతున్నది.

భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పరచే సమయంలో తుంగభద్ర జిల్లాలోని తెలుగు ప్రజలు మెజారిటీగా వున్న ప్రాంతాలను మైసూరులో కలుపుతున్నందుకు ప్రత్యామ్నాయంగా కనీసం రాజోలిబండ ప్రాజెక్టు హెడ్‌వర్క్సు ప్రాంతాన్నైనా ఆంధ్రలో చేర్చాలని మన ప్రతినిధులు వాదించారు. కాని అదంతా చెవిటివాడు శంఖం వూదిన చందంగా వృథా అయింది. ఇప్పుడా సమస్యను అదే రూపంలో తిరగతోడటం మా వుద్దేశ్యం కాదు

రాజోలిబండ ప్రాజెక్టు రక్షణ, కాల్వల మరమ్మతులాంటి తక్షణం పరిష్కరించాలసిన సమస్యలను ఉమ్మడి బోర్డులో రెండు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంప్రదింపుల పేరుతో కాలయాపన చేయడంకంటే బుద్ధితక్కువ. వుండబోదు ఈ నానుడు బేలాలు. దీర్ఘచర్చల ఫలితంగా పంటపొలాల్లోని పైరులు దెబ్బతింటున్నాయి రైతాంగం నష్టపడుతున్నది.

కాబట్టి రాజోలిబండ ప్రాజెక్టు నిర్వహణ సంతనూ కేంద్ర ప్రభుత్వం సాంకేతికనిపుణులకి అప్పగించాలని హెచ్చరించుతున్నాం. ప్రాజెక్టు భద్రతను, కాలవల మరమ్మతు వగైరా అన్ని సమస్యలను అతడే నిర్వహించుతూ పార్లమెంటుకు బాధ్యత వహించే విధంగా కానూనం చేయాలని కోరుతున్నాం. ప్రస్తుత పరిస్థితులలో ఆంధ్రకే రైతాంగానికి శ్రేయస్కరం కాగలదని ఆశించుకున్నాం.

సుగ్రీవాజ్ఞలు?

కుటుంబ నియంత్రణను కట్టుదిట్టంగా అమలు జరిపేందుకు మహారాష్ట్ర ప్రభుత్వ గృహనిర్మాణసంస్థ విచిత్రమైన పాను చేసింది. తమ ఇండ్లలో నివసించే సంసారులు ముగ్గురు పిల్లలకు మాత్రమే పరిమితం కావాలని నిర్ణయించింది.

ఇదివరకే అంతకు మించిన సంతాన మున్నవారు విధ్వంసకనేందుకు అవకాశం లేకుండా శాశ్వత ఆపరేషన్ చేయించుకున్నట్లు సర్టిఫికేటు చూపించాలని హుకుమ్ జారీచేసింది. ఈ సూత్రాన్ని ఉల్లంఘించిన వారిని గృహనిర్మాణ సంస్థకు చెందిన గృహాల నుండి బయటికి సాగనంపుతామనే నిరంకుశ ధోరణి ఈ ఉత్తరువులో వ్యక్తమవుతున్నది.

నాలుగో పిల్లనుకన్న సంసారులను ఇళ్ళుకుండి బయటకోసికి గెంటడంకంటే దారుణం మరొకటి వుండబోదు లోగడ కేంద్ర మంత్రివర్యులు లోకరు కుటుంబనియంత్రణ సూత్రాలను ఉల్లంఘించిన ఉద్యోగులను ప్రమోటు వగైరా సదుపాయాలు రద్దవుతాయని హెచ్చరించి సుగ్రీవాజ్ఞను జారీచేసి, అపఖ్యాతి పాలయ్యారు. మహారాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ వైఖరికూడ ఆలోచనకు చెందినదే.

మహారాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ నిరంకుశ హుకుమ్‌ను ప్రభుత్వం వెంటనే రద్దుచేయాలి ఇందుకు కారకులైన ప్రముఖులపై దర్యాప్తు తీసుకోవాలి బాధ్యతగల చైతన్యంపై ఆధారపడి, ప్రచారం ద్వారా కుటుంబ నియంత్రణను అమలు జరపాలేగాని హుకుమ్‌ల ద్వారా సాధించాలని ప్రయత్నించడం కేవలం మూర్ఖత్వమేకాగలదు.

విజయవాడలో ఆయుర్వేద మహా మండలి సమావేశం

శ్రీ రామానుజస్వామి సంస్మరణార్థం

రజమహేంద్రవరం, అక్టోబరు 16

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి కార్యవర్గ స్థాయిసమితి, సంయుక్త సమావేశం మండలి అధ్యక్షులు ఆయుర్వేదాచార్య కళాప్రపూర్ణ వంగిడి వి. టి. వి. రామానుజస్వామి సంస్మరణార్థము విజయవాడ గాంధీనగరములో వి. ఎ. ఆర్. హైస్కూలులో జరిగినది. సభ్యులందరూ కొంతసేపు మౌనం వహించారు.

సమావేశములకు మండలి ఉపాధ్యక్షులు డా. చక్రపాణి నరసింహశాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీ స్వామి మరణం వలన యేర్పడిన పరిస్థితులను గూర్చి కార్యదర్శి పెద్దింటి వేంకటాచార్యులు వివరించారు.

నెల్లూరు జిల్లా ప్రాథమికోపాధ్యాయ సమితి సమావేశం

నెల్లూరు, అక్టోబరు 16

నెల్లూరుజిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ కౌన్సిల్ విస్తృతసమావేశము నెల్లూరులోని వి. ఆర్. హైస్కూలులో సంఘాధ్యక్షులు శ్రీ శి. తిరిగాలగారి అధ్యక్షతన సెప్టెంబరు 28, 29 తేదీలలో జరిగెను. సదరు సమావేశమునకు ప్రత్యేకాహ్వానితులుగా రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి గారన్ సంఘ సభ్యులు శ్రీ కింగ రాజు రామకృష్ణయ్యగారు హాజరైరి.

కార్యదర్శి నివేదికను, ఆర్థిక నివేదికను జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. ఎస్. ఖాదరావు ప్రవేశపెట్టగా దర్శనం సంతరం ఆమోదించింది. సమావేశానికి హాజరైన సమితి సంఘాల కార్యదర్శులు ప్రాంతీయ రిపోర్టులు ప్రవేశపెట్టగా, తమ వాదనలను ప్రవేశపెట్టగా దర్శించి ఆమోదించింది.

పంజాబ్‌లోని హుస్సేనీవాలా వద్ద పాకిస్తాన్ దుండగీళ్ళు ఆక్రమించి, శత్రు మైదానంలోనికి దూసుకువచ్చి ఇండియా-పాకిస్తాన్ యుద్ధంలో మన దేశానికి అంతిమ అఖండ విజయాన్ని సాధించిన మన భారత సైనికుల త్యాగం ప్రపంచ చైతన్య చేతనలో అశ్చర్యకరితలను గావించింది.

హుస్సేనీవాలా స్థల ప్రభావం ఇదివరకే భగత్ సింగ్ పేరు వినగానే భగత్ సింగ్ స్మారక చిహ్నముంది ఆ వీరుని వివరేతిహాసాన్ని తలచుకొనే మన ప్రజలు వీరుల అత్యద్భుత ధైర్య సాహసాలను స్మరించారు. ఇప్పటికే అక్టోబరు 19 వ తేదీ పెద్ద యెత్తున భగత్‌సింగ్ సంస్మరణోత్సవాలు ప్రారంభమౌతున్నవి. భారత స్వాతంత్ర్యమే ఆశయంగా పోరాడిన వారు సంతుష్టులవుతున్నారు.

తన మాతృదేశాన్ని గాఢంగా ప్రేమించి తరుణ తన దేశాన్ని పారతంత్ర్యమునుండి విముక్తి చేయుటకు తలపెట్టినందున 1931 మార్చి 23 వ తేదీ లాహోరు సెంట్రల్ జైలు తన విప్లవ సోదరులైన సుఖదేవ్, రాజగురు లతోపాటు ఉరితీయ బడ్డాడు భగత్‌సింగ్.

ఆ నిర్యాణం ఉరిపడే రోజున భారత దేశమంతటా చెలరేగిన అగ్నిజ్వాలలా భారతీయులందరూ అనంతృప్తి జ్వాలలు వ్యాపించాయి అనుకడుకు భారతజాతికి శోకాంబుధి సుంకెత్తిన. అసీంధ్ర జ్యోతిగా, ఆశాకిరణిగా, భారతజాతి రొమ్ము విరుచుకొని గర్వంతో పొంగిపోయింది కూడా ఉన్న పట్టు, వారిసాహసం, భారత యువతలోనికి పిడుగు, ఉత్తేజకరమైన దుందుభి నాదం లేదు.

సైమన్ కమిషన్ పట్ల నిరసనోద్యమం

